క్లుప్తంగా

ఊపందుకున్న ఉపాధి పనులు



ఉయ్యాలవాడ వద్ద పనులు చేస్తున్న కూలీలు

ఉయ్యాలవాడ : మండలంలో ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభమయ్యాయి. వ్యవసాయ పనులు తగ్గడంతో పనులు జోరందుకున్నాయి. ప్రస్తుతం పంట కాలువలు, కుంటల్లో పూడికతీత పనులు చేస్తున్నారు. ఎండ అధికంగా ఉండడంతో పనుల వేళలను అధికారులు మార్చారు. ఉదయం 6 నుంచి 10.30 గంటల వరకు పనులు చేసేలా చర్యలు చేపట్టారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో పని ప్రదేశాల్లో కూలీలకు నీడ కోసం టెంట్ సదుపాయం, మంచినీరు, ప్రథమ చికిత్సకు అవసరమైన కిట్లను అందుబాటులో ఉంచారు. 20 గ్రామ పంచాయతీల పరిధిలో రోజుకు 2,800 మంది కూలీలు పనులకు వస్తున్నారని ఏపీఓ రవిప్రకాష్ గురువారం వెల్లడించారు.

గడ్డివాముల దగ్ధం

రుద్రవరం: మండలంలోని నక్కలదిన్నెలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో గడ్డివాములు దగ్ధమయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు.. నారాయణ అనే రైతు వరిగ్రాసాన్ని వాములుగా వేసుకున్నాడు. గురువారం మధ్యాహ్నం హఠాత్తుగా గడ్డివాముల నుంచి మంటలు చెలరేగాయి. గమనించిన ఇరుగు పొరుగు వారు మంటలను ఆర్పేందుకు యత్నించారు.అయినా మంటలు అదుపు కాలేదు. ఆళ్లగడ్డ అగ్ని మాపక సిబ్బందికి సమాచారమివ్వగా.. వారు వచ్చే లోపే గడ్డివాములు పూర్తిగా కాలిపోయాయి. దాదాపు రూ.2లక్షలు నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు.

ఆడిట్ ప్రారంభం



గ్రామైక్య సంఘాల రికార్డులను ఆడిట్ చేస్తున్న అధికారులు

శిరివెళ్ల: స్థానిక వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో గురువారం నుంచి గ్రామైక్య సంఘాల ఆడిట్ ప్రారంభమైంది. 2023–24 ఆర్థిక సంవత్సరానికి చెందిన పొదుపు, జమా ఖర్చులు, సమావేశాల రికార్డులు, రుణాల పంపిణీ రికార్డులను వైఎస్సార్ జిల్లాకు చెందిన ఆడిట్ గౌసియా ఆడిట్ చేశారు. ఏపీఎం పుణ్యవతి మాట్లాడుతూ రూ.7.16 కోట్ల స్త్రీ నిధి, రూ.80 లక్షలు ఉన్నతి రుణాలు, రూ.61 లక్షలు సీఐఎఫ్ మొత్తాన్ని గ్రామైక్య సంఘాలకు రుణాలుగా ఇచ్చామన్నారు. మండలంలో 48 సంఘాల వివరాలను ఆడిట్ చేస్తున్నారని చెప్పారు. లీగల్ కోఆర్డినేటర్ మహబూబ్ బాషా ఉన్నారు.

మరోసారి ఆశీర్వదించండి



ఓటు అభ్యర్థిస్తున్న అవంతికారెడ్డి

దొర్నిపాడు: సీఎం జగనన్న పాలనలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందాయని ప్రజలు మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గంగుల బిజేంద్రారెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని ఆశీర్వదించాలని అవంతికారెడ్డి కోరారు. గురువారం మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నె, ఉమాపతినగరం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన సంక్షేమాభివృద్ధిని వివరిస్తూ ప్రస్తుతం పథకాలు కొనసాగాలంటే జగనన్న సీఎం చేసుకోవాలని ఓటర్లను కోరారు. ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ శకుంతల, సొసైటీ చైర్మన్ చెంచిరెడ్డి, నాయకులు కర్నాటి కృష్ణారెడ్డి, జాకీర్‌బాషా, శాంతయ్య, చిన్నమద్దిలేటి, శివప్రసాద్, ప్రతాప్‌రెడ్డి, డీలర్ పెద్దన్న, కరీముల్లా పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా

ఉయ్యాలవాడ: మండలంలోని ఇంజేడు, ఉయ్యాలవాడ గ్రామాలకు చెందిన వలంటీర్లు 14 మంది మూకుమ్మడిగా రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రఘురాంకు అందజేశారు. వలంటీర్లు జాన్సి రాణి, గురులక్ష్మి, శ్రీదేవి, పవన్, కుళాయప్ప, వసంతకుమార్, రేవంత్, గోసుల ప్రవీణ్, లక్ష్మి ఓబులేసు, లక్ష్మీదేవితో పాటు మరో నలుగురు రాజీనామాలు చేశారు.

నంద్యాల(అర్బన్): మండలంలో మిట్నాల గ్రామంలో ముగ్గురు వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మికి అందజేశారు. వలంటీర్లు హరిబాబు, రుతుకుమారి, సింధూర మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేస్తామని చెప్పారు.

నిబంధనలు పాటించాలి

నంద్యాల(సిటీ): స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న రెగ్యులర్, అప్కాస్ ఆఫీసు సబార్డినేట్స్(అటెండర్స్) కార్యాలయ క్రమశిక్షణ, పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆఫీసుకు వచ్చే సందర్శకులతో సహేతుకంగా ప్రవర్తించి, సహచరులతో సఖ్యతగా ఉంటూ పనిదినములలో ఉదయం 9 గంటలకే కార్యాలయంలో ఉండాలని సూచించారు.

భవిష్యత్ తరాలకు మార్గదర్శి జగన్

- సంక్షేమాభివృద్ధి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి
- టీడీపీని నమ్మి కష్టాలు కొనితెచ్చుకోవద్దు
- సాదిక్ నగర్, పులిమద్ది, రాయమాల్పురంలో ఎమ్మెల్యే శిల్పా రవి ప్రచారం



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే శిల్పా రవి



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న శిల్పా రవి

బొమ్మలసత్రం: సంక్షేమం, అభివృద్ధితో భవిష్యత్ తరాలకు మార్గదర్శకుడిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మారారని, ఆయనను మళ్లీ సీఎం చేసుకుందామని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మన పిల్లల భవిష్యత్ బాగుండాలంటే జగనన్న పాలనను కొనసాగించుకుందామన్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు, పక్షపాతానికి తావులేకుండా అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్న ఘనత జగనన్నదేన్నారు. గురువారం పట్టణంలోని 29వ వార్డు సాదిక్ నగర్ ఏరియాలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మాబున్నీసా, వార్డు ఇన్‌చార్జి జలీల్ బాషాతో కలిసి ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని మరోసారి గెలిపించాలని ఓటర్లను కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి కోట్లాది రూపాయలు వెచ్చించామన్నారు. చిన్న చెరువు కట్ట అభివృద్ధి మొదలుకుని, నూనెపల్లెలోని ప్రభుత్వ వైద్య కళాశాల వరకు జగనన్న మార్క్ అభివృద్ధి కనపడుతుందన్నారు. వైస్‌చైర్మన్ శ్రీధర్, పాంషావలి, దృశ్యకళల అకాడమీ చైర్మన్ సునీత అమృతరాజ్, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, అనిల్ అమృతరాజ్, రత్నబాబు చౌదరి, మహబూబ్ బాషా, చాంద్ బాషా, హుస్సేన్ బాషా, జాకీర్, షఫి, మల్లి, హరి,బాదుల్లా, నూర్‌వలి, అల్లాబకాష్, హుసేన్‌వలి, ఇక్బాల్, చిన్ను, ఉస్మాన్, అప్పన్న, సద్దాం, రషీద్, హుసేన్, కరిముల్లా, రియాజ అనీఫ్, ఇంతియాజ్, మాబాషా, రంగారావు, ప్రసాద్, శ్రీనివాసులు, జయన్న, నజీర్ పాల్గొన్నారు.

టీడీపీని నమ్మి మోసపోవద్దు

నంద్యాల(అర్బన్): టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మితే కష్టాలు కొని తెచ్చుకున్నట్లేనని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పులిమద్ది, రాయమాల్పురం గ్రామాల్లో నాయకులు రఘురాం రెడ్డి, ప్రతాపరెడ్డి, హుసేన్ రెడ్డి, మునీశ్వర్ రెడ్డి, సోమలింగేశ్వర్ రెడ్డి, ఎంపీపీ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు ఎమ్మెల్యేకు హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం పులిమద్ది గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేశామన్నారు. జగనన్న ప్రభుత్వం చేసిన మేలును గుర్తించుకుని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. నారాయణ, మదార్ వలి, నన్నే, జీవయ్య, అబ్రహాం, విశ్వనాథరెడ్డి, భారతమ్మ, సి.మోహన్ సుదర్శన్ రెడ్డి, సామన్న, పూల శీను రాయమాల్పురం సర్పంచ్ పార్వతమ్మ, మునగాల మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డిపాల్గొన్నారు.



రాయమాల్పురంలో.. ఓటు వేయాలంటూ మహిళలను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే

ముగిసిన నామినేషన్ల పర్వం

ఆళ్లగడ్డ: ఎన్నికలకు కీలక ఘట్టమైన నామినేష్ల పర్వం ముగిసింది. గురువారం చివరిరోజు కావడంతో ఆర్వో కార్యాలయం అభ్యర్థులు, వారిని ప్రతిపాదించేందుకు వచ్చిన వారితో కిటకిటలాడింది. బుధవారం వరకు 16 మంది నామినేషన్లు దాఖలు చేయగా చివరి రోజు 16 మంది అభ్యర్థులు నామినేషన్ వేశారు. నామినేషన్ల స్వీకరణ గడువు (3 గంటలు) లోపు కార్యాలయంలోకి వచ్చిన అభ్యర్థులందరికీ టోకెన్లు ఇచ్చి పొద్దుపోయేవరకు నామినేషన్ల పత్రాలు స్వీకరించారు. మొత్తం 32 నామినేషన్ పత్రాలు స్వీకరించామని ఆర్‌ఓ మల్లికార్జునరెడ్డి తెలిపారు.

నేడు నామినేషన్ల పరిశీలన

ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను శుక్రవారం సాయంత్రం వరకు పరిశీలించనున్నారు. 29వ తేదీ ఉపసంహరణ ఉంటుందని అధికారులు పేర్కొన్నారు.

మేడేను జయప్రదం చేయండి

నంద్యాల(న్యూటౌన్): ప్రపంచ కార్మికుల్లారా ఏకం కండి అనే నినాదంతో కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రఘురామ్మూర్తి, సుంకయ్య కోరారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం మేడే కరపత్రాలను విడుదల చేశారు. ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శివబాలకృష్ణ, ప్రసాద్, శ్రీనివాసులు, రమేష్, ఆనంద్, బి.శ్రీనివాసులు, రంజిత్, సుశీలమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదల జీవితాల్లో వెలుగులు



ఓటు అభ్యర్థిస్తున్న నాగిని రెడ్డి



వైఎస్సార్‌సీపీకి మద్దతు కోరుతున్న శిల్పా రెడ్డి

బొమ్మలసత్రం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిశోర్ రెడ్డి సతీమణి నాగిని రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 11వ వార్డులో కౌన్సిలర్ తమీమ్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పట్టణంలో కోట్లాది రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేశామన్నారు. మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.

2వ వార్డులో..

పట్టణంలోని 2 వార్డు మాల్దార్ పేటలో వార్డు కౌన్సిలర్ షాదిక బాషా ఆధ్వర్యంలో నాగినిరవిసింగారెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళకు జగనన్న ప్రభుత్వం బాసటగా నిలిచిందని, కోట్లాది రూపాయలతో పాఠశాలలను అభివృద్ధి చేశారని చెప్పారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

42వ వార్డులో..

పట్టణంలోని 42వ వార్డులో కౌన్సిలర్ శిరీష, ఇన్‌చార్జి కిరణ్‌తో కలిసి శిల్పారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కరోనా సమయంలో ఎమ్మెల్యే శిల్పా రవి సొంత నిధులతో పేదలకు వలంటీర్ల ద్వారా ఉచితంగా నిత్యావసర వస్తువులు పంపిణీ చేసిన విషయం గుర్తుచేశారు. నాయకులు నెరవాటి సత్యనారాయణ, డాక్టర్ సుబ్బారెడ్డి, బెబ్బులి దామోదర్‌రెడ్డి, జేపీ వినయ్, సోహెల్ రానా, స్వామి, మహ్మద్‌హుసేన్, వెంకట్‌రెడ్డి, రాయలమ్మ, రాఘవ పాల్గొన్నారు.

కానాలలో..

నంద్యాల(అర్బన్): కానాల గ్రామంలో సర్పంచ్ భావమ్మ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు జగదీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో శిల్పారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత జగనన్నదేనన్నారు. అనసూయమ్మ, ఎంపీటీసీ జమురుద్దీన్, ఉప మండల అధ్యక్షుడు రంగారావు, కానాల కాశీం, ఉదయ్‌కుమార్‌రెడ్డి, ఫారూక్, పీడీ హుసేన్ పాల్గొన్నారు.

27న 'బార్' ఎన్నికలు

నంద్యాల(వ్యవసాయం): నంద్యాల బార్ అసోసియేషన్‌లో గురువారం ఉపసంహరణలు, ఏకగ్రీవాలు ముగిశాయని, అధ్యక్ష పదవి, జనరల్ సెక్రటరీ, స్పోర్ట్స్ కల్చరల్ పదవులకు ఈనెల 27వ తేదీన ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎన్నికల కమిటీ సభ్యులు రామకృష్ణయ్య, సుదాంశమౌలిరెడ్డి, అల్లా బకాష్, రఘుప్రకాష్ తెలిపారు. వారు మాట్లాడుతూ వైస్ ప్రెసిడెంట్లుగా పీడీఎస్ బాబు, పాణ్యం శ్రీనివాసరెడ్డి, జాయింట్ సెక్రటరీగా రామకృష్ణ, లైబ్రేరియన్ సెక్రటరీగా జీవన్‌రాజు, ట్రెజరర్‌గా మద్దిలేటిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. అధ్యక్ష పదవికి జీవన్ ప్రసాద్ తప్పుకోగా.. దుర్గాప్రసాద్, నందీశ్వరరెడ్డి మధ్య పోటీ నెలకొందని చెప్పారు. జనరల్ సెక్రటరీ పదవికి కోటపాడు శ్రీనివాసులు, భూపణి వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా చిన్నలింగయ్య, భూమా వెంకటరెడ్డి పోటీ పడుతున్నారని వివరించారు.

28 నుంచి ఉచిత లలిత కళల శిక్షణ

నంద్యాల(వ్యవసాయం): కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల ఆధ్వర్యంలో ఈనెల 28 నుంచి మే 25వ తేదీ వరకు ఉచిత లలిత కళలు, క్రీడలు వేసవి శిక్షణా శిబిరం నిర్వహిస్తామని కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ గురువారం తెలిపారు. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శిబిరంలో శాస్త్రీయ, ఆధునిక నృత్యం, శాస్త్రీయ, లలిత, వాయిద్య సంగీతం, గిటార్, కీబోర్డు, మిమిక్రీ, వెంట్రిలాక్విజం, చిత్రలేఖనం, హస్తకళలు, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, పద్యపఠనం, సంస్కృత శ్లోకాలు, చెస్, కరాటే, తైక్వాండో, తదితర 22 అంశాల్లో 22మంది కోచ్‌లతో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. వివరాలకు సెల్ : 8309735050, 9959307424 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ విధానం



మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన విశ్వనగర్ కాలనీ వాసులు

బొమ్మలసత్రం: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ విధానమని, జగనన్న అందజేసిన పథకాలే పార్టీ గెలుపునకు బాటలు వేస్తాయని మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో కౌన్సిలర్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో 17వ వార్డు విశ్వనగర్ ప్రాంతం నుంచి 30 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. తిరుమల్, సుబ్బయ్య, రమణ, నవీన్, వెంకట్, రంగస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకులు లోకేష్, రామచంద్రుడు, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

➤ పట్టణంలోని 7వ వార్డు ఫరూక్ నగర్ ప్రాంతానికి చెందిన సుమారు 200 మంది యువకులు ఏపీపీఎస్సీ మాజీ సభ్యుడు డాక్టర్ నౌమాన్, కౌన్సిలర్ కలాంబాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు మస్తాన్ బాబా, మహబూబ్ బాషా ఆధ్వర్యంలో గురువారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జబీర్, సనావుల్లా, బషీర్, మని, మన్సూర్, అఫ్జల్, దాదా, హేమంత్, ఫరూక్, రసూల్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

13వ వార్డు నుంచి..

పట్టణంలోని 13వ వార్డు టెక్కె ప్రాంతానికి చెందిన యువకులు వైఎస్సార్‌సీపీ నాయకులు టి.వై శివ, బాచం నాగేశ్వరరెడ్డి, కాల్వ నాగరాజు ఆధ్వర్యంలో శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్సీపీలో చేరారు. టీ.వై శివ మాట్లాడుతూ జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరారన్నారు.శివకాంత్,బాలకృష్ణ, గిద్దలూరు మధు సుదాకర్, మహేష్, శివహరి,ప్రవీణ్‌కుమార్, శంకర్, హుసేనీ, కావి, గణేష్ నాయక్, సురేష్, షరీఫ్, గీవిదు, శివరామిరెడ్డి పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన యవకులతో శిల్పా మోహన్‌రెడ్డి



శిల్పా మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న యువకులు

సంక్షేమ సారథికి మళ్లీ పట్టం కడదాం

ఆళ్లగడ్డ: సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి భార్య గంగుల సారిక అన్నారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా అహోబిలం గ్రామంలో ఆమె ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమయ్యారు. ఆమె మాట్లాడుతూ ఈ ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. అవి కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గంగుల బిజేంద్రారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు నాసారి వెంకటేశ్వర్లు ఉన్నారు.



ఇంటింటి ప్రచారంలో గంగుల సారిక

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఎస్‌డీఆర్ విజయదుందుభి



విద్యార్థులను అభినందిస్తున్న కొండారెడ్డి

నంద్యాల(న్యూటౌన్): జేఈఈ మెయిన్స్ – 2024 ఫలితాల్లో ఎస్‌డీఆర్ ఆకాంక్ష జూనియర్ కాలేజీ విద్యార్థులు విజయదుందుభి మోగించారని కళాశాల అధినేత కొండారెడ్డి గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ సి.తేశ్వజరి ఆలిండియా 293వ ర్యాంకు, ఎం.మోహన కృష్ణ ఆలిండియా 888వ ర్యాంకును కై వసం చేసుకున్నారన్నారు. మోహన్‌కృష్ణ 99.95 శాతంతో రాయలసీమలోనే మొదటి ర్యాంకు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. కె.జితేంద్ర 99.36, కె.నాగపవన్‌కుమార్ 97.63, కార్తికేయరెడ్డి 96.78 శాతం పర్సంటైల్ సాధించగా 90 శాతంతో 22మంది అద్భుతమైన ఫలితాలు సాధించినట్లు చెప్పారు. విద్యార్థులను, అధ్యాపకులను నంద్యాల డీఎస్పీ రవీంద్రనాథరెడ్డి, డాక్టర్ గెలివి సహదేవుడు, టూటౌన్ సీఐ మంజునాథరెడ్డి, ఎస్‌వీఆర్ ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ వెంకటరామిరెడ్డి అభినందించారు.

టీడీపీ నుంచి భారీగా వైఎస్సార్‌సీపీలో చేరిక



ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సమక్షంలో టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిన ఆలమూరు ముస్లింలు



ఎమ్మెల్యేగంగుల సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన ఆలమూరు బెస్త కాలనీ వాసులు

రుద్రవరం: మండలంలోని ఆలమూరులో గురువారం టీడీపీ వర్గీయులు భారీగా వైఎస్సార్‌సీపీలో చేరారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల బిజేంద్రారెడ్డి, పుట్టాలమ్మ క్షేత్ర కమిటీ చైర్మన్ గంగుల మనోహర్‌రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, సీనియర్ నాయకుడు గంగుల సుదర్శన్‌రెడ్డి, విజయ డెయిరీ డైరెక్టర్ గంగుల విజయసింహారెడ్డి తదితరుల సమక్షంలో ముస్లిం కాలనీ, బెస్త కాలనీ, ఎస్సీ కాలనీల్లో పలువురు పార్టీలో చేశారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అన్సర్,ఉశేని,ఇమాం,జమాల్, ఇస్మాయిల్,జమాల్‌వలి, కిట్టయ్య,యాతం శేఖర్, ఓబన్న గారి కిట్టయ్య, బజ్జీ శేఖర్, నాగరాజు, నాగేశ్వర రావు, పిల్లి లక్ష్మీనారాయణ, శ్రీధర్, శ్రీనివాసులు, వెంకటాద్రితో పాటు మరో 200 కుటుంబాలు చేరాయి. పాణ్యంచంద్ర, నాగేష్, శూలం ప్రభాకర్,రహీం,జయరాముడు, సింగం వెంకటేశ్వరరెడ్డి, గోపిరెడ్డి పుల్లారెడ్డి, సుదర్శన్‌రెడ్డి ఉన్నారు.

పచ్చని నిలయాలు..

- పట్టణంలో రూ.5.24 కోట్లతో 8 పార్కుల అభివృద్ధి
- ఆహ్లాదాన్ని పంచుతున్న పార్కులు
- శారీరక వ్యాయామం కోసం పరికరాల ఏర్పాటు
- చిన్నారులు ఆడుకునేందుకు ఆట వస్తువులు



హౌసింగ్ బోర్డు కాలనీలో పచ్చదనం నడుమ ఏర్పాటు చేసిన జిమ్ పరికరాలు,



చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఆట వస్తువులు

నంద్యాల(సిటీ): పట్టణంలో పచ్చదనం కరువవడంతో ప్రజలు ఆహ్లాదానికి దూరమయ్యారు. అంతంతమాత్రంగానే ఉన్న పార్కులను సైతం గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడంతో శిథిలమై చెత్త కుప్పలకు నిలయాలుగా మారి, అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారాయి. అయితే వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావడంతో స్థానిక ప్రజాప్రతినిధి ఆధ్వర్యంలో రూ.5.24 కోట్లతో 8 పార్కులను అభివృద్ధి చేశారు. పచ్చదనం పెంచడంతో పాటు చిన్నా రులు ఆడుకునేందుకు, వ్యాయమ పరికరాలను ఏర్పాటు చేసి పచ్చని నిలయాలుగా రూపుదిద్దారు.

చిన్నారుల కోసం ఆటవస్తువులు..

చిన్నారుల ఆటవిడుపు కోసం పలు పార్కుల్లో ఆట వస్తువులను ఏర్పాటు చేశారు. ఎన్జీవో కాలనీ, లలితా నగర్ ప్రాంతాల్లోని పార్కులలో చిన్నారులు ఆడుకోవడానికి పలు రకాల క్రీడా పరికరాలను అందుబాటులో ఉంచారు.

జిమ్ సదుపాయాల కల్పన..

పార్కులు అంటే కేవలం కాసేపు కాలాయాపన చేసేవి కాకుండా వాటి వల్ల యువతీ యువకులతో పాటు మహిళలు, వృద్ధులు ఆరోగ్యాన్ని మెరుగుపరుచునేందుకు అనువుగా జిమ్ పరికరాలను అమర్చారు. ముఖ్యంగా చెరువుకట్ట వద్ద, పార్క్ రోడ్ వద్ద ఉన్న పార్కుల్లో ఉదయం వందలాది మంది వాకింగ్ చేయడంతో పాటు ఓపెన్ జిమ్ చేయడా నికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అలాగే ఆయా పార్కుల్లో యోగా చేయడానికి ప్రత్యేక సదుపాయాలు కల్పించారు.

పార్కుల అభివృద్ధి ఇలా..

- ➤ మున్సిపల్ టౌన్ హాల్ వద్ద 1.01 ఎకరాల్లో సుమారు రూ.50 లక్షలతో పార్కును అభివృద్ధి చేశారు. ఇక్కడ యోగా కేంద్రాన్ని నెలకొల్పి సుమారుగా 150 మందికి పైగా యోగా చేసుకునేందుకు ఏర్పాట్లు చేశారు.
- ➤ లలితానగర్లో 1.59 ఎకరాల్లో ఓపెన్ జిమ్, చిన్నారులకు ఆటస్థలం, షటిల్ కోర్టు ఏర్పాటు చేశారు. ఇందుకు రూ.30 లక్షల మేర మున్సిపల్ అధికారులు వెచ్చించారు.
- ➤ విద్యానగర్‌లో 0.39 సెంట్ల మున్సిపల్ స్థలంలో రూ.45 లక్షలతో గ్రీనరీతో కూడిన పార్కు ఏర్పాటు చేశారు.
- ➤ ఆటోనగర్ వద్ద 0.20 సెంట్ల స్థలంలో ఓవర్ బ్రిడ్జ్ కింద రూ.25 లక్షలతో గ్రీనరీ గార్డెన్ పాటు గోడలకు పలు రకాల చిత్రాలు వేయడంతో ఆ ప్రాంతం అద్భుతానికి నిలయంగా మారింది.
- ➤ హౌసింగ్ బోర్డు వద్ద 2.9 ఎకరాలల్లో రూ.1.84 కోట్లతో ఓపెన్ జిమ్, ఆట వస్తువులు, వాకింగ్ ట్రాకర్‌తో పాటు యోగా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.
- ➤ చెరువుకట్ట వద్ద పాదచారుల నడక కోసం 2.5 కి.మీ. వాకింగ్ ట్రాక్, స్త్రీలకు, పురుషులకు ప్రత్యేకంగా ఓపెన్ జిమ్ సెంటర్లు, గ్రీన్ గార్డెన్‌లను రూ.55 లక్షలతో అభివృద్ధి చేశారు.
- ➤ రైతు బజార్ వద్ద 50 సెంట్లలో అత్యాధునిక వసతులతో గ్రీన్ గార్డెన్‌తో పాటు ప్రత్యేక వాకింగ్ ట్రాక్‌ను రూ.40 లక్షలతో ఏర్పాటు చేశారు.
- ➤ హౌసింగ్ బోర్డు– 2లో 1.4 ఎకరాల్లో సుమారు రూ.60 లక్షలతో పార్కు, ప్రహరీ, గ్రీనరీ ఏర్పాటు చేశారు.

మనస్సుకు ప్రశాంతంగా ఉంటుంది



కొంత కాలంగా పట్టణంలోని ఆసుపత్రిలో ప్రైవేటు ఉద్యోగిగా చేస్తున్నా. పని ఒత్తిడిని తగ్గించుకునేందుకు సాయంత్రం రైతు బజార్ పార్కులో కాసేపు గడుపుతాను. అక్కడి ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేందుకు చాలా మంది కుటుంబాలతో వస్తుంటారు. పచ్చని గడ్డి, ఆహ్లాదంతో ఆ వాతావరణం మనస్సుకు ప్రశాంతతనిస్తుంది. ప్రతి రోజూ పార్కులో రాసేపు వాకింగ్ చేశాకే ఇంటికి వెళ్తా.
–మధు, ప్రైవేటు ఉద్యోగి, నంద్యాల,

కుటుంబంతో హాయిగా గడుపుతున్నాం



పట్టణంలోని పార్కులను ఆహ్లాదకరంగా మార్చారు. గతంలో పార్కులను పట్టించుకునే నాథుడే లేడు, వాటిల్లో అసాంఘిక కార్యకలపాలు జరిగేవి. నేడు వాటిని తీర్చిదిద్దడంతో కుటుంబంతో పాటు హాయిగా గడుపుతున్నాం.చాలా మంది స్థానికులు సాయంత్రం వేళల్లో వాకింగ్, వృద్ధులు కాసేపు పచ్చని గడ్డిలో విశ్రాంతి తీసుకోవడానికి వస్తున్నారు. ప్రస్తుతం పార్కుల నిర్వహణ కూడా బాగుంది. –మురళి, నంద్యాల